# Bible Stories for Children to Read and Color

# బైబిల్ కథలు- చదవండి - రంగులు వేయండి

## 22- ధనవంతుడైన రైతు

(THE RICH FARMER)



సమర్పించినవారు

# 22- ధనవంతుడైన రైతు

(THE RICH FARMER)



## *22- ధనవంతుడైన రైతు* (THE RICH FARMER)

*లూకా 12:16-21*

సమృద్ధిగా పంటపండించి సంతోషముగా ఉన్న ఒక ధనవంతుడైన రైతును గూర్చి యేసు ఈ కథను చెప్పెను. ఈ సమృద్ధియైన పంటను దాచి పెట్టుటకు అతడు పెద్ద పెద్ద కొట్లు కట్టించుకొనుటకు ఆలోచించినాడు. కాని పంటను దయచేసిన దేవుని మరచి ఆయనకు కృతజ్ఞతను చెల్లించుట మరచినాడు. దేవుడు అతనికి పనిచేయుటకు మంచి ఆరోగ్యమును ఇచ్చినాడు. పంట పండుటకు సరియైన వాతావరణమును దేవుడు దయచేసినాడు. విత్తనములు విత్తుటకు అతనికి దేవుడు మంచి భూమిని ఇచ్చినాడు. ఆ రైతు, తనకు లభించిన సమస్తము దేవుని యొద్దనుండి వచ్చినదని మరచినందున అతడు వెర్రివానిగా పిలువబడ్డాడు. ఆ రైతు వ్యవసాయముద్వారా ఎంతో సంపాదించినా అతడు చనిపోయిన తర్వాత దానిని తనతో తీసుకొని వెళ్ళలేక పోయెను.

ప్రార్థన

యేసు! మీరు మాఅందరకు మంచి స్నేహితుడవు మరియు రక్షకుడవు. మీరు మాకు ఇచ్చుచున్న మంచి ఆహారమునుబట్టి మరియు మంచి వస్తువులనుబట్టి నీకు ఎల్లప్పుడు కృతజ్ఞతలు చెల్లిస్తున్నాము. ఆమెన్.

చిన్న బిడ్డలకొరకు కంఠత వాక్యము

కీర్తన 107:1

యెహోవా దయాళుడు, ఆయనకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించుడి.

# ఎలుక



ఎలుక ద్వారా మనము నేర్చుకొనునది ఏమనగా అది మన ఇంటిలో అందమైన చిన్న చిన్న వస్తువులను కనుగొని వాటిని తీసుకొనిపోయి తన కలుగులో దాచుకొనును. తన కొట్లలో గొప్ప ధాన్యమును నిలువ చేయుచున్న ధనవంతుడైన రైతుకు పోలికగా ఈ ఎలుక ఉన్నది. ఈ పాఠములో మనము ఈ ఎలుకలాగా ఉన్న ధనవంతుని మాదిరిగా ఉండకుండా మనకు కలిగియున్న వాటితో దేవుని సేవించుచుండవలెనని మనకు యేసు తెలియజేయుచున్నాడు.



కీర్తనలు 37:16-17

16 దుష్టుల ఐశ్వర్యంకంటే మంచివాని అల్పభాగమే
ఉత్తమమైనది.
17 ఎందుకంటే దుర్మార్గులు నాశనం చేయబడుతారు.
కాని మంచివాళ్ల విషయమై యెహోవా శ్రద్ధ పుచ్చు
కొంటాడు.



Translated by CLCI Bible College - Nidubrolu